


**వాన**

టపటమని చెప్పాపెట్టకుండా వచ్చి పడింది 'మాయదారి కాలం! వానలు వానాకాలంల పత్తాలేవు, ఎండాకాలం మట్టుకు ఎన్నడూ ఎరుగని ఎండలు. 'ఏందయ్యా ఈ కాలం?' అని అడిగితే ఆ సదువుతున్న పంతులేమో 'అడవులు నరికితే యింతే' అంటడు. దానికీ వానకీ ఏంది సుట్టరికం? —ఏమో— మా పక్కింటి అమ్మమ్మ మట్టుకు ఊర్కే 'కలికాలం—కలికాలం' అని గొణుక్కుంట కూసుంటది.

వాన జలజలమని అల్లరి చేస్తుంది.

వానల తడిసిపోయిన రవిక గిలిగిలి పెడ్తుంది. సీరా, రవికా యిప్పేసి సిన్నప్పటి లాగా వానల గెంతులు పెట్టాలనిపిస్తుంది. ఈ కూలిపోతున్న యింటిల నిలబడితే తప్పు కూల్తదేమో నని బయంబయం గుంది.

ఊరి బయట వున్న పువ్వోళ్ళ బాయి కాడ నీళ్ళు తెచ్చుకుందమని కుండతో వస్తే ఈడ నిలబడాల్సి వచ్చె.

జుయ్యుమని గాలి ఈసింది

గాలికి వూగిన వాన తెర మా వూరి

'సారాపంచు' బిడ్డ కట్టే మెత్తని వల్ల నని సీరలాగుంది. అందరూ సర్పంచు అంటే పంతులేమో అయన్ని 'సారా పంచు' అంటడు. ఒక్కొక్కొ మారి 'సర్పం—గు' అంటడు.

ఏందో. ఎన్ని సార్లు జెప్పిన అయనకే ఓటు ఏస్తిని. పరి ఓటేసి నందుకు ఐదురూపాలు సేతిలో పెట్టిండు గద. మీదికెల్లి ఆయనే మా కులపెద్ద. ఊళ్ళ మా కులపోళ్ళే ఎక్కువ కాబట్టి ఆయనే సారాపంచు—ఆయన్దే యాపారం. ఆయనే మా బ్రొమిసాల కులపెద్ద.

వాన తగ్గేట్టు కనపడ్త లేదు.

దూరంగ వున్న కొండ మసక మసకగ కనపడ్తంది. ఆ కొండమీద నుంచే సూరీడు దిగి అవతలి ఒడ్డుకి పోతడు. ఇంకో రెండు జాములైతే సీకటి పడతది. ఎట్లనో మరి— ఇయ్యాల్టికి తాగ నీళ్ళులేకుంటే పాయె. ఉన్న నీళ్ళతో గడపొచ్చు గాని ఇంటికి పొయ్యేదెట్ల—

వాన— వాన—

వానపడితే మనయ్య యాదికొస్తడు. అడు యాదికొస్తే చాలు ఒళ్ళంత ఝల్లుమంటది. అడి మాటలు ఎండిపోయి బీటలువారిన పొలంల పడే వానసినుకులు, వానసినుకుల్లాంటి సక్కిలిగింతలు అడి సూపులు వానసినుకుల్లాంటి సూదులు.

అడ్ని సూసినప్పుడల్లా మల్లి మల్లి అడి వంకనే సూడాలని మనసు, కాని సూడటం తప్పని సరిపెట్టుకుంట.

మరాదికి పెళ్ళయింది గదా?

అడి కిద్దరు పిల్లలున్నారు గదా?

అడి పెళ్ళాం బంగరు బొమ్మలా గుంటది గదా?

కాని—ఎందుకో అడ్నే సూడాలని అనిపిస్తది మనసుకి. ఎవరూ పిలవా పెట్టకుండానే సూరీడు తూర్పుకొండ మీది కొచ్చినట్లు—ఊకే అదే మనసు లోకి ఒచ్చి కూకుంటడు. అడు నా ఎంక సూత్తేనే సిగ్గు కమ్ముకొచ్చేస్తది.

ఈధిబాగోతంలో అప్పుదెవడో సెప్పినట్టు ఎనక జలమలుంటయ్యేమో. అప్పుడు అడే నా మొగుడేమో!

సంబడమే— ఈ మాట ఎవరేనా యింటే నవ్వుతరు.

అయినా మనసుకి నచ్చిన మొగోడ్ని సేసుకుంటానికి కూడా ఈ లోకంలో ఈల్లేదు. అపుడెపుడో కిష్టయ్యని సత్తెభామ ప్రేమించి మనువాడిందట. నే నిప్పుడు మనయ్యను సేసుకుంటనని అంటే అడి పెళ్ళాం ఊకుంటదా? మా అన్న ఊకుంటడా?

కాని అడంటే నా కెందుకంత ఇది? ఏమో?— సినిమాల్లో నేన్జూసిన ఈరోల్లాగా ఉంటడా? అట్లనే వుంటడు— కాకి బొక్కా పంట్లాం లేవు. అంతే. ఈరోలాగనే కోటమీస ముంది. పెద్ద కళ్ళున్నాయి. రాయిలాంటి ఒళ్ళుంది.

ఎన్నెల్లాంటి మాటలున్నయి. ఒకరు బాదపడితె సూడలేని మనసుంది. (ఉందా?)

అందుకే అడంటె నాకు సాన సావ-

'ఇయ్యాల్రేపు ఆడపిల్లల్ని సినిమాలు సెడగొడ్తన్నయి. ఆళ్ళకు ఎదుటి మడిసిని తెలుసుకునే గుణమే లేదు. రాబోయే మొగుడి గురించి సరైన గ్యానమే లేదు. అదే ఒంపెద్ద పోకడ' అంటడు పంతులు.

ఏమో పంతులు మాటలు నా కర్థం కావు. కాని నేను గడిగడికి పక్కనున్న పట్నమెల్లి సినిమాలు సూసేది మాత్రం నిజం.

మనయ్యను మనువాడితే—?

'ఓస్. ఊకోవే- నీకు మెదడు లేదు' అంది మనసు.

వాన తగ్గుముకం పట్టింది.

ఆ పాడుబడిన ఇల్లొదిలి బయటి కొచ్చిన.

ఇల్లు వద్దనే వుంది.

'ఏందే పిల్లా నువ్వీడ నిలబడ్డవని వానలి తడుసుకుంట ఈడదాక వస్తే నువ్వేమో పోతన్నవు?'

ఝల్లుమంది గుండె. సేతిలోని కుండ కిందపడి ముక్కలైంది.

ఎనక్కి తిరిగి సూడకుండనే సెప్పొచ్చు. ఆ గొంతు మనయ్యదే. నా గుండెల రైలుబండిలాగ నడిసి గొంతుకలోకి వచ్చి ఆగింది.

'అరెరె-' అని అడు ముందుకొచ్చిండు 'కుండ పగిలిపోయె' అని నా కళ్ళలోకి సూసిండు. నా కళ్ళు వాలిపోయినయి.

అడు నా సెయ్యి పట్టుకున్నడు. అంతే వానల సెమటలు పట్టినయి. ఒళ్ళంత నా సేతిల లేకుండ అయింది. ఎట్ల నడిసిన్నో ఏమో- తెలీదు. అడె నడిపించిండు నా సెయ్యి పట్టుకుని. మల్ల ఆ పాడుబడ్డ యింటిలోకి వచ్చిన.

మనయ్య ఊపిరి నా మొకానికి వెచ్చగ తగుల్తాంది. నా గుండెలు ఎగెగసి పడ్తన్నయి.

నా నడుం సుట్టు మనయ్య సేతు లున్నయి.

నాకేం ఎరికలేకుండ పోయింది.

కాని ఎటుకుక్కె వదిలేసిండు మనయ్య. పులి వాసన పసిగట్టిన జింకలాగ పరుగెత్తిండు. ఎనక్కి తిరిగి సూడకుండ వానలో తడుసుకుంటూ పరుగెత్తిండు.

ఒక్కమారే పిడుగుల తెల్లి తేసి నట్లయింది నాకు. ఊపిరి బరువుగ వస్తుంది. కళ్ళు పూరాగ విచ్చుకొని మరీ సూసిన.

మా అన్న నాకు నాలుగడుగుల దూరంల వున్నడు.

ఏ మర్దంకాలే- అడి ఎంకనే ఎర్రిది సూసినట్లు సూసిన.

అడు రెండడుగులేసి నా సెంప మీదికెల్లి ఒక్కటే దెబ్బ కొట్టిండు.

కొరడా దెబ్బలాగ తగిలింది. కళ్ళు



బైర్లు కమ్మినయి. కింద పడేదుండె కాని గోడ తగిలి నిలబడిపోయిన.

సినిమా ఊరో సావ దూరంపోయింది.

రెండు ఛనాలయితే నా ఊపు బద్దలై పోతది.

'నా కెరికలే_ అదేదో అన్నడు. అడ్నె నేనే కొట్టేదుండె' అనేసిన ఒణుకుతున్న గొంతుతో.

'నువ్వింటికి నడువు_'

నడిసిన_ కాగ నీళ్ళు లేకుంటే మాయె_ నడవాలె, నడవాలె. జల్లులేదు, ఏంలేదు_ వానసినుకుల్లోనే నడిసిన_

బురదలోనుండి నడిసిన- నా కాళ్ళకింద వున్న బూమిలాగనే వున్న మనసుతో నడిసిన- ఇంటిదాక ఒణుకుతున్న గుండెల్తో నడిసిన.

నా కెరికనే. మా అన్న యియ్యాల పంచాయితి పెడ్త్రడు.

ఊళ్ళ పెద్ద రాగిసెట్టు కాడ కుల పోళ్ళంత జమ అయితరు. పంచాయితి పెడ్త్రరు. పంచాయితి- పంచాయితి- ఎవ రిది తప్పయితే అళ్ళకు జరిమాన ఏస్త్రరు. అ జరిమానతో జల్సా పేస్త్రరు.

బగమంతుడా- నా కిస్టమైన మొగోడ్ని ఎంచుకొనే అదికారం లేకుంద పేసినవు. ఇస్టమైనోడు కాకున్న ఎవడికో ఒకడికి ఎదురు పైసలిచ్చి అమ్ముడుపోయే అడ జాతిల పుట్టించినవు నా కిస్టమైనో డెవడైన ఉండి అడికి పెళ్ళయితే నేను తన్నెత్తి సూట్టానికి లేదు. అడు నా కులం కాకుంటే మరింత పెప్పటాని కుక్కుర లేదు.

మనువాడినంక మగడు పసువని తెలిత్తే పదలటానికి లేదు.

మనువాడాల్నంటే- పైస కావాల. మనువాడినోడిని వదలాల్నంటే- దాని కుక్కుడ పైస కావాల. అసలు మా కాడ పైసవుంటే పంచాయితి వుండదు. పైసలు బాగున్నోడిని పంచాయితికి కూసోమని అడగాల్నంటే ఎవరికేనా దమ్ములుండాల.

ఇ టికి పేరేలోపల నాకు పిత్రమైన దయిర్నం వొచ్చింది ఎక్కువేమన్న ఎవరన్న మాట్లాడితే మనయ్యనే మన వాడ్తనవి సెప్త.

ఏమన్న కానీ___

సీకటిపడింది-

సిమ్మసీకటి-సుక్కలు లేని సీకటి- అకాసం నిండ మబ్బులు సీకట్ని మరింత సిక్కగా పేసినయి.

మా అన్న తిన్నగ కులపెద్దలకాడికే పోయిండు. ఆడేం సెప్తడో నాకు ఎరి కనే. మన్నయ్య మా సెల్లె పెయ్యి పట్టిండు. మా పెల్లి అరిపేసరికి వదిలి పరుగెత్తిండు నేను మూసిన అనిసెప్తడు.

ఇట్ల తలుసుకున్నంక నాకు నవ్వొచ్చింది

కులపెద్దలు నన్నడిగితే ఏం సెప్పాల? తప్పు నాదే అని సెపాల్నా? రెండు పేతులు కలిత్తే నేకదా సప్పట్లు. నాకుక్కుడ యిట్టమేనని సెప్పాల్నా?

మా అన్న పుత్తెల ఏమున్నదో నా కెరి కనే. మా అన్నకు మనయ్య సెల్లెలిమీద మనసు. _అది నీలమ్మ పొగరుమోతు ముండ దానికి మా అన్నను సూత్తెనే అరికాలి మంట నెత్తిమీద కెక్కుతుంది. మా అన్న అగ్గిరాముడే అయితడు.

ఇప్పుడు సందు దొరికింది _ఏం పేస్త డంటే కులపోళ్ళకు పురెక్కిత్తడు. అసలు మనయ్య మా కులం కాకపోతే ఏం పేసెటోడో?

అసలే వాన [illegible]ది. నేలంత పిత్తడి.

మా కులపెద్దల మనసులు గూడ సిత్తడి సిత్తడి అయిఉంటయి. ఆ సిత్తడిమీద ఎచ్చగా మందుపడాల. మందుపడాల్నంటే యింతోటి పంచాయతిఒక్కటైనాఉండాల.

చవ్‌పోకువూరు.

వూర్నవి ఏం లాబం?

ఎన్నో ఏళ్ళ కాడికెల్లి వస్తున్న పద్దతి వనాలగావి.

అంతోయింతో మా అన్న మంట రాజేస్తడు. అది సినికి సినికి సిటపటలాడి పెద్దగయితది. మంట రాజేయల్నంటే ఇద్దరు ముగ్గురికి మందు కొట్టించాల — కొట్టిస్తడు. అందర్ని ఉచకాయించాల — ఉచకాయిస్తడు.

పెద్ద రాగిసెట్టు జడలు యిరబోసుకున్న దయ్యంలాగ విలబడింది. సివమెత్తిన అమ్మోరిలాగ ఊగుతున్నది.

నాకు మా అమ్మ నాన్న లేరు. గుడిసెల నేనూ, మా అన్న యిద్దరమే.

మల్ల గుడిసెకాడికొచ్చి మా అన్న నన్ను పిల్సుకపోయిండు రాగిసెట్టుకాడికి.

అలోసనలన్ని వానపడితే అణిగిపోయిన దుమ్ములాగ అయినయి.

కులపోళ్ళంత సెట్టుకాడ జమ అయింద్రు. సానమంది మందు మీదనే ఉన్నారు. సుట్టలు కాలుస్తన్నరు. ఎక పెకాలాడ్తన్నరు. అంతమంది ముంగల విలబడితే గుండె దిగజారిపోయింది. బేజారు బేజారుగ వుంది. అంత తడి లోనూ నోట్ల తడారిపోయింది.

మా పెద్ద బ్రమ్మిసాల్తో నా వంక సూపించు అయన మాట్టాడినా ఆ మీసాల్లోనే మాట్టాడ్తడు. మీసం మెలేసిండు.

'ఏంటే పిల్లా! మనయ్య విన్ను ఊరిబయట పొకుపడ్డ గొంపకాడ నీ సెయ్యి పట్టుకున్నాదే —' అని అడిగిండు.

తలెత్తిసూసిన. అది తప్పులేదవి పెద్ద మనుకున్న. నే విచ్చిన అలుసుతోనే అడు నా దగ్గరి కొచ్చిండవి సెప్పాలనుకున్న. కాని దయిర్నం సాలలే.

కాళీ తలూపిన — అంతనే.

'నువ్వేమన్న అన్నావే?' మల్లి అడిగిండు.

'నేను —'

మా అన్న అందుకున్నాడు. 'అది అరిసింది మావా! నేనే యింతలో —'

'నువ్వు నోర్ముయ్యాన్! నే నడుగుతుంది నీ సెల్లెని. అది సెప్తది'

'అరిసిన —'

'పోయి ఇంగ ఆ దొంగెదవని ఇటికి ఈడుసుకుని తీసుకురండెహె — పిల్లా! నువ్వు గూడ అళ్ళకోటి ఎల్లి అడ్ని పట్కరావే.' అని హుకుం జారీ సేసిండు బ్రమ్మిసాలు.

నే నెట్ల నడిసిన్నో నాకు యాదికిలేదు.

నా ఎనకాల గుంపు —

నా పక్కన గుంపు —

గుంపుల వున్నగవి నేనొక్కదాన్నే —

గుంపుల అడోళ్ళు గూడ వున్నరు గవి నేనొక్కదాన్నే —

మా కులపెద్దల మనసులు గూడ సిత్తరి సిత్తరి అయితుంటయి. ఆ సిత్తరిమీద ఎచ్చగా మందుపడాల. మందుపడాల్నంటే యింతోటి పంచాయతిఒక్కటైనాఉండాల.

చప్-పాకున్నారు.

పూర్నని ఏం లాబం?

ఎన్నో ఏళ్ళ కాడికెల్లి వస్తున్న పద్ధతి సనాలగాని.

అంతోయింతో మా అన్న మంట రాజేస్తడు. అది సినికి సినికి సిటపటలాడి పెద్దగయితది. మంట రాజేయల్నంటే ఇద్దరు ముగ్గురికి మందు కొట్టించాల– కొట్టిస్తడు. అందర్ని ఉచకాయించాల– ఉచకాయిస్తడు.

పెద్ద రాగిసెట్టు జడలు యిరబోసుకున్న దయ్యంలాగ నిలబడింది. సివమెత్తిన అమ్మోరిలాగ ఊగుతున్నది.

నాకు మా అమ్మ నాన్న లేరు. గుడిసెల నేనూ, మా అన్న యిద్దరమే.

మల్ల గుడిసెకాడికొచ్చి మా అన్న నన్ను పిల్సుకపోయిండు రాగిసెట్టుకాడికి.

అలోసనలన్ని వానపడితే అణగి పోయిన దుమ్ములాగ అయినయి.

కులపోళ్ళంత సెట్టుకాడ జమ అయింద్రు. సానమంది మందు మీదనే ఉన్నారు సుట్టలు కాలుస్తన్నరు. ఎక సెకాలాడ్తన్నరు. అంతమంది ముంగల నిలబడితే గుండె దిగజారిపోయింది. బేజారు బేజారుగ వుంది. అంత తడి లోనూ నోట్ల తడారిపోయింది.

మా పెద్ద బుర్రమీసాల్తో నా వంక సూసిండు అయన మాట్లాడినా ఆ మీసాల్తోనే మాట్లాడ్తడు. మీసం మెలేసిండు.

'ఏంబే పిల్లా! మనయ్య నిన్న ఊరి బయట పాకపక్క సొంపకాడ నీ సెయ్యి పట్టుకున్నాడే–' అని అడిగిండు.

తలెత్తిసూసిన. అది తప్పులేదని పెద్ద మనుకున్న. నే నిచ్చిన అలుసుకోనే అదు నా దగ్గరి కొచ్చిండని సెప్పాలనుకున్న. కాని దయిర్నం సాలలే.

కాశి తలూపిన–అంతనే.

'నువ్వేమన్న అన్నావే?' మల్లి అడిగిండు.

'నేను—'

మా అన్న అందుకున్నాడు. 'అది జరిసింది మావా! నేనే యింతలో–'

'నువ్వు నోర్ముయ్యాన్! నే నడుగు తాంది నీ సెల్లిని. అది సెప్తది'

'జరిసిన—'

'పోయి ఇంగ ఆ దొంగెదవని ఇడికి ఈడుసుకుని తీసుకురండె హో–పిల్లా! నువ్వు గూడ అళ్ళకోటి ఎల్లి ఇద్ని పట్కారావే.' అని హుకుం జారీచేసిండు బుర్రమీసాలు.

నే నెట్ల నడిసినో నాకు యాదికిలేదు.

నా ఎనకాల గుంపు–

నా పక్కన గుంపు–

గుంపుల వున్నగని నేనొక్కదాన్నే–

గుంపుల అదోళ్ళుకాడ వున్నరు గని నేనొక్కదాన్నే–

ఒంటరిని.

నడుస్తున్నట్లనిపిస్తన్నది.

నా ఎనక అన్న మాట్టాడ్తండ్రు.

నా పక్కన అన్న మాట్టాడ్తండ్రు.

ఏయి బుర్రకెక్కతలేవు.

మనయ్య గుడిసెకాడ ఆగినం.

ఆది పెళ్ళం గుడిసెల నుండి బయటి కొచ్చింది.

అది నాకంటే బాగుంటది. నా కెరికనే.

కాని దాని మొకం ఎలఎలబోతున్న సందమామ లాగుంది. గుంపుని సూసి కత్తరపడతంది. దాని సెయ్యి పట్టు కొని దాని అయిదేళ్ళబిడ్డ ఏడుపు లంకించు కుంది.

దాని ఎనకాల్నె నిలబడివుంది మనయ్య సెల్లెలు, నీలమ్మ.

ఒదినని పక్కకి జరిపి ముంగల కొచ్చి నిలబడింది.

'ఏంది ? ఎందుకొచ్చింన్రు ?'

మా అన్న అన్నడు 'మనయ్య కావాల.'

'ఎందుకు ?'

'ఎందుకంటవేందే దొంగముండా ! పక్కకు తప్పుకోవే-నీయక్క-అడు నా సెల్లె సెయ్యి పట్టుకుంటాడే ?'

'నీ సెల్లెనే అడ్ని రమ్మన్నదేమో-ఎవడి కెరక ?'

'నీయక్క-' అని రంకెపెట్టి ఒక్క గుంజుకున్నడు మా అన్న.

ఆ దెబ్బకి అది కెవ్వున కేక పెట్టింది

ఆ దెబ్బకి అది దూరంగ పోయి బురదల పడ్డది.

'ఓలమ్మో-' అని అళ్ళ ఒదిన నీలమ్మ కాడికి పరుగెత్తింది.

'అమ్మో-' అని అరుస్త దాని బిడ్డ కూడ దాని ఎనకాలనే అత్తకాడికి పోయింది.

అన్న గుడిసెలోకి పోయిండు. కొంత గుంపుకూడ అది ఎంట లోనకెల్లింది.

నీలమ్మ నావంక మండుతున్న కళ్ళ తోటి సూసింది.

మనయ్య లేనట్టుంది. అన్న బయటి కొచ్చిండు.

నీలమ్మ, మనయ్య పెళ్ళం కలసి నన్ను బూతులు తిడ్తన్నరు.

మాఅన్న కర్రలేపి అడిగాడు 'ఎక్కడికి పోయిండే నీ అన్న ?'

'నీకు దొరుకుతడా అదు-' అని మల్ల తిట్లు మొదలేసింది నీలమ్మ.

అగో-అ మాటనే తప్పువేసింది నీలమ్మ.

'అయితే నీ కెరికనే మీ అన్న ఏం జేసిండో-మీ అన్నను నువ్వే పరుగెత్తి కొనిపోయి ఏడనన్న దాగుకొమ్మని సెప్పివుంటవే-రాయే-రా ! నిన్ను పట్టు కుని సెట్టుకు కట్టేత్తేగాని నిజం బయట పడదు. అప్పుడుగాని అదు ఏడవున్నదో తెలియదు.' అని మా అన్న నీలమ్మ జుత్తు పట్టుకున్నడు.

'వదులు-ఎద్దుమొహమా-' అని గింజు కున్నది నీలమ్మ-అడ్ని రక్కబోయింది

నీలమ్మ-కాళ్ళూ సేతులు తన్నుకున్నది నీలమ్మ. అయినగని మా అన్న ఒదిలి పెట్టలే.

గుంపుల అందరు 'గుంజుకరా దొంగ ముండని' అని అన్నరు.

అంతనే-పూనకం ఒచ్చినోడిలాగ దాన్ని పట్టుకుని రాగిసెట్టుకాడికి బురదలో కెల్లి బరబర గుంజుకుంట, తన్నుకుంట లాక్కొని ఒచ్చిండు మా అన్న-

వస్-అద్ని మా అన్నని పిలవలేను-

మనయ్య సేసిన తప్పుకి నీలమ్మను లాక్కొని రావటానికి ఎవరికేం అధికారం వుంది? రజాకారోళ్ళు-పోలీసోళ్ళు యిట్ల సేత్తరని మా యింటి పక్కవుండే అప్పమ్మ కతలు సెప్పింది తప్పొకరి దయితే దానికి ఇం-దర్ని తంతరని సెప్పింది. కాని మా అన్నలాటోడు కూడ యిట్లనే సేత్తడని నాకు ఎరికైంది. అదు సేసినంక రజాకారోళ్ళయితేనేంది-పోలీసోళ్లయితేనేంది-ఇంకెవరైతేనేంది-ఇట్లనే సేసివుంటరు-ఇట్లనే సేత్తరు.

రజాకారోళ్ళు-పోలీసోళ్ళు-కులపోళ్ళు-డబ్బులున్నోళ్ళు-అంత ఒక్క మూసల కెల్లి ఒచ్చిండ్రు.

తప్పెవరిది? సిచ్చెవరికి?

మా కులపెద్ద బుర్రమీసాలు సారా కాయ ఒక పట్టు పట్టినయి.

'అయితే పిల్లా-మనయ్య ఎటు పోయిండో నీకు ఎరికెనే గాదే?'

'ఎరికెనే-'

పిచ్చిముండ! ఎందుకే - ఎందు కట్లంటవే? మీ అన్న సినిమా ఈరో అనుకున్న గాని అదు ఆడబల్ల ఎదవ-పంచాయతి పెత్తరని పారిపోయిండు. నువ్వేమో దయిర్నంగ నిలబడి మీ అన్నది తప్పుకాదని సెప్పటానికి తెగించి నవు?

'మా అన్నదేం తప్పు? తప్పంటా అది సెల్లదే-' అని గాండ్రించింది నీలమ్మ,

'ఊకోవే- నీలిముండా! ఇంతమంది పెద్దలమున్నం. మాకెరికే ఎవర్ది తప్పో ఎవర్ది కాదో- అదేదో మేము సెప్పాల. నువ్వినాల. అంతేగాని నువ్వన్నదే తప్పయితే మరి మేమంత ఎందుకే'

'గాడుదులు గాసెటందుకు' గాండ్రించి ఉమ్మింది నీలమ్మ.

బుర్రమీసాలు లేసి నిలబడినయి. ఆకాసం ఫళ్ళుమని ఉరిమింది.

'ఒరేయ్- దీన్ని సెట్టుకి కట్టెయ్యండ్రా'

మా అన్న నీలమ్మను జుత్తు పట్టుకుని లాగి ఒకడిసేతిలోని మోకు గుంజుకుని దాన్ని సెట్టుకి కట్టేసిండు.

మెరుపు మెరిసింది.

ఆ ఊరిల కులపెద్ద సెప్పిందే సెల్లు బాటవుతుంది.

రజాకారోళ్ళు- పోలీసోళ్ళు- కుల పోళ్ళు- డబ్బున్నోళ్ళు- అళ్ళదేరాజ్యం. బగమంతుడుంటే అదుమాత్రం తీర్పు సెప్పటానికి దిగిరాలేదు.

మనయ్యా గాని నేను గాని తప్పు సేసివుంటే ఆడేమో పారిపోయిండు. నేనేమో నోరిప్పలేదు.

మల్ల సన్నగ మొదలైన వాన సినుకుల్ల తడిసిపోతు అడుకూతుప ఆ రాగి సెట్టుకి కట్టేసి వున్నది-

'వస్తరే- మీ అన్న వస్తడే- వాడొచ్చి ఇడిపించెదాక ఈ సెట్టుకే- యిట్టనే ఉంటవే' అంటండు మా అన్న- అంటండ్రు కులపోళ్ళు.

ఇదేం న్యాయం ?

పైసల్లేని మనయ్యా పైసఉన్న బుర్రమీసాల కాడికి వస్తడా ?

అన్నా- అమ్మా- అయ్యా- ఇదేం న్యాయం ?

'తప్పు నాదికాద వుంది. ఒద్దు- నీలమ్మ నొదిలేయ్యండి' అని అరుద్దామను కున్న. మల్ల ఒక్కసారి ఆకాసం ఉరిమింది. నా మాటలు నా లోపల్నే వుండిపోయినయి-

నా కెకెకనే ఈ రాత్రికి ఆ సినుకుల్లో వల్లని సలికి ఒణుక్కుంట నీలమ్మ నిలబడ్తది. రేపు ఒక్కమందే జొరంతో సెట్టుకే అంటుకుని ఉంటది. ఆళ్ళ అన్న మనయ్య ఒచ్చి జరిమాన కడ్తే ఇంటికి పోతుంది. లేకుంటే-? అట్టనే ఉంది తన కంటినీరే వరదనీరై, అందుల మంట పుడితే ఆ మంటల్తో కట్లు ఇప్పుకుంటదా?

ఇప్పుకుంటదా ?

సీతమ్మోరిని సెఱబట్టిన రావణాసురులు- అప్పటినుండి యిప్పటిదాక సీతమ్మలకు సెఱలే.

నాలాంటిది సూస్తనే ఊకుంటది. మనయ్యలాంటి ఎదవలు మాటలు సెప్పి కనబడకుండ పోతరు- ఎవర్నో యిరికిస్తరు- సెల్లెలయినా సరే- మరి నీలమ్మ ఒక్కతే కట్లు యిప్పుకుంటుందా ?

నీలమ్మా- నీలమ్మా- అన్ని కట్లే నీలమ్మా-

ఆడదానివై పుట్టినవు, అందుల పేద దానివై పుట్టినవు.

సంతల పసువులాగ నిలబడ్డవు-

ఈళ్ళంత నిన్ను కొంటరు- నరుకుతరు- తింటరు.

నీలమ్మ- నీలమ్మ- నీలమ్మా-

నువ్వు కట్లు యిప్పుకుంటవా నీలమ్మా ?

